క్లుప్తంగా

అభివృద్ధికి పెద్ద పీట
ఎమ్మెల్యే మాణిక్‌రావు



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్ టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే మాణిక్‌రావు పేర్కొన్నారు. మొగుడంపల్లి మండలంలోని ఔరంగనగర్ పంచాయతీ నూతన భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపడుతున్నారని కొనియాడారు. 500 జనాభా ఉన్న గ్రామాలను పంచాయతీలుగా తీర్చిదిద్దారన్నారు. కొత్త పంచాయతీలకు నూతన భవనాలను కట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైదర్‌పటేల్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బి. సురేశ్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ దాసరి మచ్చేందర్, సర్పంచ్‌లు హాబ్సి రాజు, తిమోతి, ప్రసాద్, కృష్ణ, మాజీ ఎంపీటీసీ సిద్ధన్న పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: అభివద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డిలోని 6, 26వ, వార్డుల్లో పలు అభివద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా అభివద్ధి తెలంగాణాలో జరుగుతుందన్నారు. కౌన్సిలర్ శేక్ సాబేర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, 6వ వార్డు కౌన్సిలర్ సోహేల్ అలీ, యాకూబ్ అలీ, ప్రదీప్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆర్.వేంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



స్వామివారి ఊరేగింపు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం, తామర పుష్పాలతో అర్చన, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, శ్రీలక్ష్మీ నరసింహాస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భార్గవ నరసింహాస్వామి మాట్లాడుతూ ప్రతీ స్వాతి నక్షత్రంరోజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

దాడి కేసులో పలువురి అరెస్ట్

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన శాంతవర్మారెడ్డి వ్యవసాయ భూమిలోని సెక్యూరిటీ గార్డుపై దాడి చేయటంతో పాటు సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ఈ విషయంపై శాంతవర్మారెడ్డి ఈ నెల 3వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన పోలీసులు దాడికి కారణమైన శ్రీనివాస్‌రావు, సాయిసిందేశ్, రవి, అఖిల్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్ఐ మల్లేశం తెలిపారు.

బీసీ కమిషన్ చైర్మన్ హన్సిరాజ్‌కు ఘనస్వాగతం



బీసీ కమిషన్ చైర్మన్ హన్సిరాజ్‌కు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

జహీరాబాద్ టౌన్: కర్నాటక ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న కేంద్ర మాజీ మంత్రి, బీసీ కమిషన్ చైర్మన్ హన్సిరాజ్‌కు బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి గుల్‌బర్గా, బీదర్‌కు వెళ్తున్న ఆయన్ను శుక్రవారం పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందకుమార్ యాదవ్, పూలసంతోష్, విశ్వనాథ్ యాదవ్, బొగ్గుల సంతోష్, బాల్‌రెడ్డి, గోపాల్ యాదవ్, నరేష్ స్వామి, రాజు, ప్రభాకర్ రెడ్డి, ఆశోక్, నరేష్, చందులు ఉన్నారు.

రేపు ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి మురళీధర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో జిల్లా కమిటీ సమావేశం ఉంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ మొత్తాన్ని పెంచాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సమన్యాయం జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనాలని సూచించారు.

ప్రమాదకరంగా చెరువు

- ఆందోళనలో రైతులు
- పట్టించుకోని అధికారులు



కట్టకు బుంగపడిన దృశ్యం



తూము నుంచి వృథాగా పోతున్న నీరు

నారాయణఖేడ్: నారాయణఖేడ్ మండలం గంగాపూర్‌లోని ర్యాకల్ రిజర్వాయర్ ప్రమాదకరంగా మారడంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఆయకట్టు కింద గంగాపూర్, ర్యాకల్ గ్రామాలకు చెందిన రైతుల భూములు ఉన్నాయి. గత కొద్దిరోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో చెరువులోకి నీరు గణనీయంగా చేరుతోంది. ఎడమకాల్వ తూముకు సంబంధించి షట్టర్ పాడైతే అక్కడి రైతులు చాలా సేపు కష్టపడి సరి చేశారు. ఈ క్రమంలో షట్టర్‌ను తెరిచి, మూయాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. షట్టర్ లేపకుండా ఉంచితే నీరు గణనీయంగా చేరుతుందని దీంతో కట్ట తెగిపోయే అవకావం ఉందని చెబుతున్నారు. లేపితే నీరు వృథాగా పోతోందని తెలిపారు. రెండు రోజులక్రితం కురిసిన భారీవర్షాలకు కట్టపై బుంగపడిందని తెలిపారు. మళ్లీ భారీ వర్షం కురిస్తే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలకిందట నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులు దీన్ని సందర్శించారు. ఇక్కడ మరమ్మతులు చేయిస్తామన్నారు. కానీ నేటికీ మరమ్మతు పనులు మాత్రం చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు కోరారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వాలి



మాట్లాడుతున్న చిరంజీవి

జహీరాబాద్ టౌన్: ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు బీఎస్పీ అధినేత్రి మాయవతి మద్దతు ప్రకటిస్తూ కేంద్రానికి లేఖ రాయాలని ఎమ్మార్పీస్ జిల్లా కో కన్వీనర్ మాతంగి చిరంజీవి కోరారు. శుక్రవారం జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జనాభా ప్రకారం వాటా అనే మూల సిద్ధాంతంతో పనిచేస్తున్న బీఎస్పీ అదే స్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం నడుస్తుందన్నారు. బెహన్ మాయవతి ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దుతు తెలపాలన్నారు. ఈ నెల 7న హైదరాబాద్‌కు వస్తున్న ఆమె వర్గీకరణపై తన నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు అబ్రహం మాదిగ, జైరాజ్, ఉల్లాస్, సుకుమార్, బబ్లు, మోహన్, రజనీలు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణానికి విరాళం



బాల్‌రెడ్డితో దేవాలయ నిర్వాహకులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని ఊట్లగ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి వైస్ ఎంపీపీ గంగు రమేశ్ శుక్రవారం రూ.50వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, జింకల శ్రీనివాస్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి

బొల్లారం మున్సిపల్ పరిధిలో నిర్మిస్తున్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిదేవాలయ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ రోజారాణి, బాల్‌రెడ్డిలు సుమారు రూ.లక్ష విరాళంగా అందజేశారు. దీనికి దేవాలయ నిర్వాహకులు భరత్‌చారి, విఠల్‌చారి, తదితరులు బాల్‌రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

వైభవంగా రంగనాయక స్వామి రథోత్సవం



రంగనాయక స్వామి రథోత్సవంలో భక్తులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట శ్రీ భూనీలా సమేత రంగనాయకస్వామి వారి ఉత్సవాలు మంగళవారం రథోత్సవంతో ముగిశాయి. రథోత్సవ వేడుకలు సందర్భంగా తెల్లవారుజామున స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు. రథంపై వస్తున్న స్వామివారికి భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని రథాన్ని లాగారు. అనంతరం దేవాలయానికి చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకిలో ఉంచి లాలి పాటలు పాడుతూ పవళింపు సేవను నిర్వహించారు.

జిల్లా విద్యాధికారికి శుభాకాంక్షల వెల్లువ

పటాన్‌చెరు: జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లను పటాన్ చెరు మండలం ప్రైవేటు పాఠశాలల ఆసోసియేషన్(ట్రస్మ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర్లు, జగన్మోహన్ రావులు మాట్లాడుతూ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ రావు ఆదేశాల మేరకు మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల యజమానులు ప్రమోద్, లింగ గౌడ్, ప్రశాంత్, వాసు, శ్రీనివాస్, సతీష్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బండలగూడలో ఓ రి యల్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోర ుతూ జ నకార్మిక సమితి తెలంగాణ అధ్యక్షుడు జనంపల్లి కమల్ శుక్రవారం తహసీల్దార్ జయరాంకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలగూడలో 4 ఎకరాల పట్టా భూమి ఉండగా 5ఏకరాల్లో వెంచర్ వే శా రని తెలిపారు. సుమారు ఎకరం ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పింఛన్ మంజూరు చేయండి
అధికారులను వేడుకున్న గ్రామస్తులు



కౌడిపల్లి(నర్సాపూర్): ఎన్ని సార్లు దరఖాస్తు చేసుకున్న, ఏళ్లు గడుస్తున్నా.. పింఛన్ రాలేదని దయచేసి పింఛన్ మంజూరు చేయాలని గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు. మంగళవారం మండలంలోని భుజిరంపేటలో కంటి వెలుగు వైద్యశిబిరానికి ఎంపీపీ, ఎంపీడీఓ ఇతర నాయకులు వచ్చారు. దీంతో గ్రామానికి చెందిన తలారి లచ్చమ్మ, చింతల ల చ్చవ్వ, మన్నె ఇట్టయ్య తదితరులు పింఛన్ ఇప్పించాలని కోరారు. తలారి లచమ్మ భర్త మృతి చెంది మూడేళ్లు కాగా, చింతల లచ్చవ్వ భర్త చనిపోయి రెండేళ్లు అవుతుందని డెత్ సర్టిఫికెట్‌తో వి త ం తు పింఛన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఇంత వ ర కు మంజూరు కాలేదన్నారు. మన్నె ఇట్టయ్య 65 ఏ ళ్లు ఉండగా వృద్ధాప్య పింఛన్ రాలేదన్నారు. అ దికారులు స్పందించి, పింఛన్ మంజూరు చేయాలని కోరారు. కాగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మన్నె ఇట్టయ్య ఆధార్‌కార్డులు వయసు తక్కువగా ఉండటంతో పింఛన్ రాలేదన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ కొనసాగుతున్న ఉపాధి పనులు

రాయికోడ్(అందోల్): మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు జోరుగా కొనసాగుతున్నాయి. శుక్రవారం 5,311 మంది కూలీలు పనిచేశారని ఇన్‌చార్జ్ ఏపీఓ విష్ణువర్ధన్ తెలిపారు. సింగితంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. రాయికోడ్, కుసునూర్ తదితర గ్రామాల్లో ఎంపీడీఓ వెంకటేశం పరిశీలించారు. అనంతరం కూలీల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు రాములు, యాదవులు పాల్గొన్నారు.

◆ 7న రక్తదాన శిబిరం

నారాయణఖేడ్: నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 7న ఉదయం 10గంటలకు ఖేడ్‌లోని క్యాంపు కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

◆ ఘనంగా పౌర్ణమి పూజలు

మునిపల్లి(అందోల్): మొల్కల పౌర్ణమి సందర్భంగా మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో శ్రీ శ్రీశ్రీ మదనానంద సరస్వతీస్వామి, శ్రీ భగవద్భక్త పరాగ పూజ్య పాద రాజయోగి గురు వెంకటస్వామి గురుమూర్తులకు ఆశ్రమ భక్తులు పూజలు నిర్వహించారు.

◆ గౌతమ బుద్ధుని బోధనలు స్ఫూర్తిదాయకం

సంగారెడ్డి టౌన్: సమస్త జీవరాసుల పట్ల ప్రేమ, కరుణ, శాంతి, సహనంతో ప్రకృతితోమమేకమై జీవించాలనే గౌతమ బుద్ధుని జ్ఞానమార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షుడు రాహుల్ పేర్కొన్నారు. బుద్ధుని జయంతి సందర్భంగా స్థానిక అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ అవార్డు గ్రహీత భానుతేజ, సురేశ్, బస్వరాజ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

◆ 8న ఉచిత ఆరోగ్య శిబిరం

హత్నూర(సంగారెడ్డి): ఈ నెల 8న హత్నూర మండలం దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు శివశంకర్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9989778881, 9618087001 నెంబర్లపై సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

◆ ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): జంగంపేట గ్రామానికిచెందిన ప్రదీప్‌కుమార్ వివాహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శుక్రవారం రూ.10వేలు, జంగంపేట ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రదీప్‌కుమార్ వారికి కృతజ్ఞతలు చెప్పారు.

◆ వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగం ఐకేపీ కార్యాలయ ఆవరణలో సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

◆ నేడు విద్యుత్ అంతరాయం

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలంలో శనివారం ఉదయం నుంచి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ విజయకుమార్ తెలిపారు. హత్నూర, రెడ్డి ఖానాపూర్, కొన్యాల, నస్తీపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మత్తులు చేస్తున్నందువల్ల మధ్యాహ్నం వరకూ ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు

◆ డీఈవోకు సన్మానం

నారాయణఖేడ్: ఇటీవల డీఈవోగా నియమితులైన వెంకటేశ్వర్లును సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ చౌహాన్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కృషిచేస్తూ పాఠశాలల పునఃప్రారంభంనాటికి మన ఊరు..మనబడి పనులు పూర్తి చేయించాలని డీఈవోను ఆయన కోరారు.

◆ ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

జహీరాబాద్ టౌన్: జన్మదినం సందర్భంగా టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఫ్లెక్సీలను చించివేసిన వారిపై చర్యలు తీసుకొవాలని బీఆర్ఎస్ నాయకులు జహీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

◆ వాహనాల తనిఖీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని హెచ్ఐజీ, ఆశోక్‌నగర్‌లలో శుక్రవారం ఇన్‌స్పెక్టర్ సంజయ్ కుమార్ వాహనాల తనిఖీ నిర్వహించారు. నెంబర్‌ప్లేట్ లేకుండ తిరుగుతున్న 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.

◆ ఆక్రమణల తొలగింపు

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలో జాతీయ రహదారిపై వెలసిన ఆక్రమణలను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పస్తాపూర్ ప్రాంతంలో రహదారికి ఇరువైపుల స్థలాలను ఆక్రమించుకుని కొంత మంది వ్యాపారం చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని కమిషనర్ మల్లారెడ్డి మున్సిపల్ సిబ్బంది సహాయంతో తొలగించారు.

శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారులు

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్



మాట్లాడుతున్న భూపాల్

జహీరాబాద్ టౌన్: పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని సీఐటీయూ రాష్ట ఉపాధ్యక్షుడు భూపాల్ ఆరోపించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే వారోత్సవాలను నిర్వహించగా శుక్రవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారులు శ్రమదోపిడికి పాల్పడుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయన్నారు. గతంలో మాదిరిగా తిరిగి12నుంచి16 గంటల పనిని తేవడానికి ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఇలాంటి నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, కనకారెడ్డి, వంశీ కృష్ణ, ప్రభు, నారాయణ, వీరయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కార్మికులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదవరెడ్డి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘాల నాయకులు

హత్నూర (సంగారెడ్డి): అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యాదవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బోరపట్ల, నస్తీపూర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొంటామని పత్రికా ప్రకటనకు మాత్రమే పరిమితం కావొద్దని హితవు పలికారు. వ్యవసాయ శాఖ మంత్రి చెప్పినట్టు ఐదు రోజులు గడిచినప్పటికీ ఇంకా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తేమ పేరుతో రైతులు మూడు రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టుకుంటున్నప్పటికీ మళ్లీ వర్షాలు పడి తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజయ్య, రామాంజనేయులు రైతులు ప్రభు, రాములు, నర్సింలు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ శక్తులను తరిమికొడదాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఈటీ నరసింహ



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): మతతత్వ శక్తులను తరిమికొడదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ పిలుపునిచ్చారు. శనివారం సదాశివపేట పట్టణంలో నిర్వహించనున్న బీజేపీకి హటావో దేశ్‌కి బచావో ముగింపు సభకు ప్రజలందరూ భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో పాటు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం తాజుద్దీన్, రహిమాన్, షఫీ, రమేశ్, నరేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పి వినోద, వి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



నారాయణఖేడ్: సమ్మెలో మాట్లాడుతున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని న్యాయమైన డిమాండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న జేపీఎస్‌లకు తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం జేపీఎస్‌ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

నారాయణఖేడ్: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట జేపీఎస్‌ల సమ్మె కొనసాగుతుంది. తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్, కోశాధికారి మల్లికార్జున్, ఖేడ్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రకాంత్, జగదీశ్వర్, చంద్రశేఖర్, ఓంబసవ, శ్రీను, ప్రకాశ్, ప్రతాప్‌సింగ్, సతీష్ తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

జహీరాబాద్ టౌన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద జహీరాబాద్ డివిజన్‌లోని అన్ని మండలాల కార్యదర్శులు సమ్మె చేస్తున్నారు. వీరంతా రోజుకో విధంగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఆదిత్యా, జిల్లా కార్యదర్శి నిషా పాటిల్, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహీర్, రాయికోడ్, ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల అధ్యక్షులు బీరప్ప, నవీన్, మహేష్‌గౌడ్, రజనీకాంత్, నవీన్, సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు తెలంగాణ జనసమితి నియోజకవర్గం ఇన్‌చార్జి ఆశప్ప సంఘీబావం తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో దొంగ మృతి



మహేశ్ మృతదేహం

జహీరాబాద్ టౌన్: అనుమానాస్పద స్థితిలో దొంగ మృతి చెందిన సంఘటన జహీరాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం..పట్టణంలోని బాగారెడ్డిపల్లికి చెందిన మహేశ్(23) అలియాస్ గుండు. తాగుడుకు బానిసై దొంగతనాలకు పాల్పడేవాడు. శుక్రవారం రంజోల్‌లోని శిల్ప వెంచర్‌లో ఇంటి నిర్మాణానికి తీసుకొచ్చిన ఇనుప రాడ్లను దొంగతనం చేస్తుండగా స్థానికులు పట్టుకుని చితకబాదారు. స్తంభానికి కట్టేసి కొట్టడంతో తీవ్రగాయాలై మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జహీరాబాద్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మార్సీని సందర్శించిన డీఈఓ వెంకటేశ్వర్లు



డీఈఓను సన్మానిస్తున్న ఎమ్మార్సీ సిబ్బంది

జహీరాబాద్ టౌన్: జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వెంకటేశ్వర్లు శుక్రవారం జహీరాబాద్‌కు వచ్చారు. పట్టణంలోని మండల రీసోర్స్ సెంటర్‌ను సందర్శించారు. ఇక్కడికొచ్చిన డీఈఓకు మండల విద్యాధికారి బస్వరాజ్, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జహీరాబాద్ ప్రాంతంలోని విద్యాసంస్థల గురించి అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట నోడల్ అధికారి లింబాజీ, జిల్లా అధికారి విజయ్‌కుమార్, సీఆర్‌పీలు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి బతుకమ్మతండాలో నూతనంగా నిర్మించిన ఆలయంలో జగదాంబ, సేవాలాల మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠను శుక్రవారం ముంగి పూజారి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమం చేశారు. ఈ ప్రతిష్ఠ ఉత్సవాల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామాగౌడ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు ఎల్లం, రామానుజం తండా నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కొల్లూర్ ఇన్‌స్పెక్టర్‌గా సంజయ్‌కుమార్



సంజయ్‌కుమార్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో నూతన పోలీస్ స్టేషన్ మంజూరైన సంగతి అందరికీ తెలిసిందే. కాగా రామచంద్రాపురంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సంజయ్‌కుమార్ కొల్లూర్ పోలీస్‌సేష్టన్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. రామచంద్రాపురం ఇన్‌స్పెక్టర్‌గా నరేందర్ రెడ్డి బదిలీపై రానున్నారు.